www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 14 | డిసెంబర్ | 2025 పేజీలు : 8

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేయండి



సిపిఐ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు

2లో

# రెండవ దశకు సర్వం సిద్ధం..!

-పోలింగ్ కేంద్రాలకు చేరిన సామగ్రి
-ఖమ్మంలో 183- భద్రాద్రిలో 156 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు





**ప్రజాపక్షం/ ఖమ్మం :** రెండవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. ఆదివారం ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుంది. రెండవ దశలో ఖమ్మం జిల్లాలో ఆరు మండలాల పరిధిలోని 183 గ్రామ పంచాయతీలకు 1686 వార్డులకు ఎన్నికలు జరగనుండగా ఇందులో 23 గ్రామ పంచాయతీలు, 306 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 160 గ్రామ పంచాయతీలకు

మిగతా 2లో..

## ప్రజలకు అండగా ఉండేది కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులే..



- సమస్యల పరిష్కారానికి పెద్దపీట
- మౌళిక వసతుల కల్పనే ధ్యేయం
- సుజాతనగర్ మండలంలో కూనంనేని విస్తృత పర్యటన

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం/సుజాతనగర్ :** ప్రజలకు అండగా ఉండేది కమ్యూనిస్టులే అని, గ్రామపంచాయితీ ఎన్నికల్లో భాగంగా మండలంలో సిపిఐ బలపరిచిన అభ్యర్థులను అత్యధిగ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివ రావు తెలిపారు. స్థానిక సంస్థల మూడో విడత ఎన్నికలను పురస్కరించుకుని శనివారం సుజాతనగర్ మండలంలోని జామ్లా తండా, బేతంపూడి తండా, కోయ గూడెం, కొత్త అంజనాపురం, పాత అంజనాపురం, సింగభూపాలెం, రాఘువాపురం, మాలబంజర, సేతంపేట బంజర, సీతంపేట, గరీబ్‌పేట గ్రామ పంచాయితీల్లో విస్తృతంగా

మిగతా 2లో..

## ప్రసన్నం చేసుకుంటేనే గెలుపు



- సేవలకు దక్కని ఫలితం
-పల్లెల్లో యథేచ్ఛగా కొనసాగుతున్న ప్రలోభ పర్వం

**ప్రజాపక్షం/ ఖమ్మం :** గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రెండవ దశ ఎన్నికలకు ఆదివారం పోలింగ్ జరగనుండగా మూడవ దశ ఈనెల 17న జరగనుంది. బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారు. చివరి రోజు నగదు అందిస్తేనే ఓటర్లు అభ్యర్థుల గుర్తు వైపు చూసే పరిస్థితి దాపురించింది. బరిలో నిలిచిన అభ్యర్థులందరూ ఆయా పరిధిలో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నగదు పంపిణీతో పాటు మద్యం, చికెన్ అందిస్తున్నారు. చాలా గ్రామ పంచాయతీల్లో పోటీ చేసిన వారు ఇంటింటికి చికెన్‌ను సరఫరా చేయడంతో పాటు మహిళలకు చీరలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోటీ స్థాయిని బట్టి నగదు పంపిణీ జరుగుతుంది. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఒక రకమైన వ్యాపార సూత్రాన్ని తెలియజేస్తున్నాయి. కొద్ది గ్రామాలు మినహా మిగిలిన గ్రామాల్లో ఓటు సంగతి ఎలా ఉన్న ముందుగా

మిగతా 2లో..

# రెండవ దశకు సర్వం సిద్ధం..!



(మొదటిపేజీ తరువాయి)
1379 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఖమ్మం జిల్లాలో కామే పల్లి, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండ పల్లి, ముదిగొండ మండలాల్లో రెండవ దశ పంచాయతీ ఎన్నికలు జర గనుండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండవ దశలో అన్నపురెడ్డిపల్లి, అశ్వారావుపేట, చంద్రుగొండ, చుంచుపల్లి, దమ్మపేట, ముల్కలపల్లి, పాల్వంచ మండలాల పరిధిలోని పంచాయతీలకు ఎన్నికలు జరగను న్నాయి. మొత్తం 156 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా ఇందులో తొమ్మిది గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. చుంచుపల్లి మండలంలోని విద్యా నగర్ కాలనీ మేజర్ గ్రామ పంచా యతీ సర్పంచ్ స్థానం ఏకగ్రీవం కాగా పలు వార్డులకు ఎన్నికలు జరగ నున్నాయి. రెండవ దశ ఎన్నికలకు సంబంధించి ఖమ్మం జిల్లాలో 2,223 బ్యాలెట్ బాక్స్‌లు, 1831 మంది పోలింగ్ అధికారులు, 2346 మంది ఓపివోలను సిద్ధం చేసినట్లు తెలిపారు. రెండవ దశలో 28 ప్రాంతాల్లో 304 సమస్యాత్మక కేంద్రాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో సిసి కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. రెండవ విడ తలో ఖమ్మంజిల్లాలో 2,51,327 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీ సులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పరిధి దాటి ఎవరు వ్యవహరించవద్దని పోలీస్ అధికారులు హెచ్చరించారు. మండల కేంద్రాల నుంచి పోలింగ్ సామగ్రిని పోలింగ్ అధికారులు ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఇందు కొరకు ప్రత్యేక వాహ నాలను ఏర్పాటు చేశారు. ప్రతి వాహనం వెంట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పలు డిస్ట్రి బ్యూషన్ కేంద్రాలను సందర్శించి యంత్రాంగానికి పలు సూచనలు చేశారు. కూసుమంచి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సరైన రీతిలో భోజనాలు ఏర్పాటు చేయలేదని కలెక్టర్ ఎంపిడివోపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రసన్నం చేసుకుంటేనే గెలుపు

(మొదటిపేజీ తరువాయి)
ప్రచారం చేసినందుకు అభ్యర్థుల నుండి రోజు వారిగా లెక్కకట్టి మొత్తాన్ని ఎప్పటికప్పుడు రాబట్టుకుంటున్నారు. కొన్ని గ్రామ పంచా యతీల్లో ఓటుకు రెండువేల నుంచి ఐదువేల వరకు ధర పలుకుతుం దంటే ఆశ్చర్యం కలుగక మానదు. బరిలో నిలిచిన అభ్యర్థులందరూ ప్రతి గ్రామ పంచాయతీలోనూ మూడొంతులకు పైగా ఓటర్లకు నగ దును అందజేస్తున్నారు. ఇక పల్లెల్లో మద్యం ఏరులై పారుతుంది. నామి నేషన్ ప్రక్రియ ప్రారంభమైన మొదలు మద్యం నిరంతరాయంగా అంది స్తూనే ఉన్నారు. ఇక కొందరైతే నాలుగు ఐదు ఓట్లు ఉన్న కుటుంబాలకు రూ. 50వేల వరకు పంపిణీ చేస్తున్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అవగతమవుతుంది. ఎన్నికల కమిషన్ చెప్పే నియమ నిబంధనలు ఏ గ్రామంలోనూ అమలు కావడం లేదంటే అతిశయోక్తి కాదు. సర్పంచ్‌ల సంగతి పక్కన పెడితే వార్డు సభ్యులుగా పోటీ చేసిన వారు సైతం లక్షల రూపాయలు ఖర్చు పెట్టిన ఘటనలు తొలి దశ ఎన్నికల్లో చూడగా రెండవ దశ పోలింగ్ జరుగుతున్న ప్రాంతాల్లోనూ ఇందుకు భిన్నంగా లేకపోవడం గమనార్హం. అభ్యర్థుల తీరు ఇలా ఉంటే ఓటర్లు కూడా నజ రానాలు ముట్టజెప్పకపోతే ఓటు వేసే పరిస్థితి లేదు. శనివారం ఖమ్మం రూరల్ మండలంలోని ఓ గ్రామ పంచాయతీలో నగదు పంచుతున్నా రని తెలిసి ఓటర్లంతా ఇండ్ల ముందే కూర్చుని అభ్యర్థులు పంపిణీ చేసే నగదు కోసం ఎదురు చూస్తున్నారు. వారి చేతుల్లో ఓటరు కార్డులు



ఉండటం గమనార్హం. మొత్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు ప్రలోభంపైనే ఆధారపడి ఉన్నాయి. ఐదేండ్లుగా గ్రామాన్ని అంటిపెట్టు కుని సేవలు అందించి అభివృద్ధి చేసిన వారి పట్ల జనం అంత సానుకూ లత ప్రదర్శించడం లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. నిరంతరం అందుబాటులో ఉంటూ ఆపదలో, సంతోషంలో అన్నీ తామై పనిచేసిన వారి పట్ల ప్రజలు సానుకూల వైఖరి ప్రదర్శించడం లేదు. అప్పటిక ప్పుడు గ్రామానికి వచ్చి డబ్బులు విరజిమ్మి ఓటర్లను తమ వైపుకు తిప్పు కునే వారి పట్ల ఆసక్తి కనబరిస్తే భవిష్యత్తులో ఇక సేవలకు తిలోదకాలు ఇచ్చే అవకాశం ఉంది.

# అన్నా.. తమ్ముడు.. అక్క.. ఊరుకొచ్చి తప్పక ఓటేయండి



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు మండల పరిధిలోని సర్పంచుల అభ్య ర్థులు వలస ఓటర్ల కోసం వేట కొనసాగిస్తున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో అభ్యర్థులు పోటాపోటీగా హోరా హోరీగా ఇంటింటి ప్రచారం కొనసాగిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉంటూ గ్రామీణ ప్రాంతాల్లో ఓటు ఉన్న వలస ఓటర్ల కోసం అభ్యర్థులు ఓటర్ల జాబితాను జల్లెడ పడుతూ ఫోన్లలో వలవేస్తూ వేటాడుతూ వెంటాడుతున్నారు. ఆపై ప్రలోభాలకు గురి చేస్తున్నట్లు సమాచారం. గెలుపును నిర్ణయించేది వలస ఓటర్లే. హైదరాబాద్, ఇతర పట్టణాలలో ప్రైవేటు పరిశ్రమలు పలు రంగాలలో పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగుల పై ప్రత్యేక దృష్టి సారించి వారికోసం ఫోన్లలో బంధువుల ద్వారా కానీ నేరుగా ఫోన్లు చేసి తప్పనిసరిగా మీ ఓటు వేయాలని మీ ఓటు నా గెలుపుకు నాంది అంటూ బ్రతిమలాడుతూ సమాచారాన్ని అందిస్తున్నారు. మీ రాను బోను ఖర్చులు భోజనం ఆరోజు పడే వేతనం మీకు చెల్లిస్తామంటూ మంతనాలు ఫోన్లో చేస్తున్నారు. అన్నా ఈ ఒక్క అవకాశాన్ని నాకు కల్పించండి అంటూ చేతులు పట్టుకొని బ్రతిమలాడుకుంటూ మంత్రాలు చేసుకుంటున్నారు. వలస ఓటర్ల జాబితా తయారు చేసుకుని వార్డు అభ్యర్థులకు సమాచారాన్ని అందించి మీ ఖర్చును మేమే భరిస్తాం మీ ఓటు మాకే వేయాలి మంచి అవకాశం వచ్చింది జీవితంలో ఇది మంచి గుర్తింపు అన్నా ఈ ఒక్కసారి ఓటు వెయ్యి అంటూ ఫోన్లలో జరుగుతున్న చర్చలు ఆకర్షణగా ఉన్నాయి.

## వలస ఓటర్ల కోసం అభ్యర్థుల వేట

### గ్రామాల్లో పోటీ తీరు...

గ్రామాల్లో పాత నాయకులు కొత్త నాయకులు వేరువేరు గ్రూపులుగా వెళ్లి వృద్ధులను గృహాలకు వెళ్లి వారిని చేతు లో చేయి వేసుకొని ఒప్పించుకుంటున్నారు. 17 తేదీన పెద్ద ఓట్లు పండుగ గ్రామంలో ఆకర్షించే విధంగా టిఫిన్ భోజనం వారికి కావాల్సిన ఖర్చులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకున్నారు. ప్రధానంగా మూడవ విడత జరిగే ఈ ఓట్ల పండగలో జనరల్ స్థానాలైన పేరువంచ, చిన్న కోరుకొండి, ముగ్గు వెంకటాపురం, మర్లపాడు, పెద్ద కోరుకొండి, చంద్రుపట్ల, రఘునాథ్ గూడెం, లక్ష్మీ పురం, ఎర్రబోయినపల్లి, అదేవిధంగా రెబల్స్ గ్రామా లలో పేరువంచ, పెద్ద కోరుకొండి, పాయపూరు, మర్లపాడులలో పోటీగా ప్రచారం హోరా హోరీగా ఇంటింటి ప్రచారం రాత్రి 9 గంటల వరకు ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు ప్రచారం చేస్తు న్నారు. దీంతోపాటు న్యూట్రల్ గా ఉండే ఓటర్ల జాబితాను ప్రత్యేకంగా తయారు చేసుకుని వల వేస్తున్నారు. అదేవిధంగా నగదుకు పడే ఓట్లను కూడా ప్రత్యేక జాబితా తయారు చేసుకుంటున్నారు. మొత్తం నాలుగు జాబితాలు ప్రజలు వలస ఓటర్లు, నగదు ఓటర్లు, స్థానిక ఓటర్లు, న్యూట్రల్ ఓటర్లు జాబితాలను తయారు చేసి సర్పంచ్ వార్డు అభ్యర్థులు వ్యవహారా లను కొనసాగిస్తున్నారు. అందరూ చూపు ఆ గ్రామాల వైపే ఉంది. జన రల్ స్థానాలు రెబల్స్ స్థానాల్లో ప్రత్యేక చూపులు కొనసాగిస్తున్నారు. చివరి వరకు ఓటర్లకు పలు రకాల సౌకర్యాలను కల్పిస్తూ ఎంతటి ఖర్చు కైనా అభ్యర్థులు వెనకాడడం లేదు చివరికి ఏమి చేస్తారో ఎవరికి న్యాయం చేస్తారో ఎదురుచూపులు చూస్తున్నారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేయండి

ప్రజాపక్షం/చింతకాని : గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావు పేర్కొన్నారు. చింతకాని మండ లంలో నూతనంగా ఎన్నికైన సిపిఐ సర్పంచ్‌లు శనివారం సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావును ఖమ్మం మమత మెడికల్ కళాశాలలో కలిసి ఆశీస్సులు పొందారు. చిన్నమండవ, నాగిలిగొండ, నేరడ, రాఘవాపురం, బస్వాపురం సర్పంచ్‌లు పర్చా రామచంద్రరావు, ఏపూరి పద్మ, దూసరి నేతాజీ, కాంపల్లి కోటమ్మ, ఆవుల నర్సింహారావు లు పువ్వాడ ను శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పువ్వాడ నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పించడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కా రమే ఎజెండాగా పని చేస్తే ప్రజలే తిరిగి మనల్ని గెలిపిస్తారని అభివృద్ధే ఎజెండాగా పనిచేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు, ఏపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లిఖార్జున రావు, జిల్లా సమితి సభ్యులు దూసరి శ్రీరాములు, రాసాల మోహన్‌రావు, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులు మార్గం శ్రీను, అబ్బూరి మహేష్, నాయకులు పది మల వెంకటనర్సయ్య, కొల్లి రవి, బొద్దు కొండలరావు, అమర్లపూడి వెంకన్న, దొబ్బల కోటేశ్వర రావు, తుపాకుల సైదులు, షేక్ దస్తగిరి, జి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా ఉండేది కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులే..





(మొదటిపేజీ తరువాయి)
పర్యటించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పేదలు, రైతులు,రైతు కూలీలతో పాటు అన్ని వర్గాలకు చెందిన ప్రజలకు కమ్యూనిస్టు పార్టీయే అండని చెప్పారు. ఆపద, దౌర్జన్యం, దోపిడీ, పెత్తందారీ విధానం ఉన్న చోట కమ్యూనిస్టులు వాటిపై పోరాటాలు సాగిస్తూ ప్రజలకు మేలు చేస్తారని చెప్పారు. అలాంటి కమ్యూనిస్టులను గెలిపించుకోవడం ద్వారా గ్రామా ల్లోని సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని తెలిపారు. ఈ దిశగా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకుపోయేందుకు ముందునుండీ పాటు పడుతూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ప్రతీ కాలనీలో మౌళిక సదుపాయాల కల్పనకు పాటుపడుతున్నా మని చెప్పారు. అనునిత్యం ప్రజలను వెన్నంటి ఉండి వారి కష్టాలు, సమస్యలపై స్పందించేది కమ్యూనిస్టు పార్టీ ప్రజాప్రతినిధులే అని ఈనెల 17న జరగనున్న గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఓట్ల కోసం అనేక రకాల ప్రలోభాలకు గురిచేసే వారు డబ్బు మూటలతో వస్తుంటారని, అలాంటి గుంటనక్కల పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని, వారి ఆగడాలను అడ్డుకునేందుకు అంతా ఒక కంట కనిపెట్టాలని సూచిం చారు. అనంతరం సిపిఐ సీనియర్ నాయకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు కొమారి రామయ్య ఐద వర్ధంతి సందర్భంగా నాయకులుగూడెం వద్ద ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించి అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా దస్రు, మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కుల రాములు, తాళ్ల వెంకటేశ్వర్లు, తాళ్లూరి పాపారావు, తాళ్లూరి ధర్మారావు, మండల నాయకులు మూడు గణేష్, వీర్ల మల్లేష్, దుర్గా ప్రసాద్, బొద్దు శేషవరావు, గద్దం రాజేం దర్, బానోతు అనీల్, భాగం కృష్ణ, లావుడియా గోపి, భూక్యా శ్రీను, బండి రమేష్, దొడ్డ వెంకన్న, మిత్రపక్షాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ రెయిన్ స్కూల్స్‌కు ఎక్సలెన్స్ అవార్డు



ప్రజాపక్షం/కూసుమంచి: మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ స్కూల్స్‌కు ఎక్సలెన్స్ అవార్డు లభించింది. శనివారం హైదరాబాద్ హైటెక్స్‌లో ఈటీ టెక్ ఎక్స్ 6వ వార్షిక సమావే శంలో అవార్డును స్కూల్ కరస్పాండెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మ ద్‌కు బ్రెయిన్ ఫీడ్ మ్యాగజైన్ అధినేత బ్రహ్మం అందజేశారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ తమ పాఠశాలలో క్రమ శిక్షణతో కూడిన విద్య, ఆధునిక బోధనా పద్ధతుల ద్వారా పిల్లలో సృజనాత్మకత శక్తికి వెలి కితీసేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యా ప్రమాణాలు, సామాజిక సేవ, వినూత్న బోధనా పద్ధతులు తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని అవార్డు అందజేసి నట్లు తెలిపారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్‌ను పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# సింగరేణి కార్మికులకు చలి స్వెటర్స్ ఇవ్వాలి



ప్రజాపక్షం/ఇల్లందు: ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘం ఆధ్వ ర్యంలో ఇల్లందు ఏరియా కార్మికులకు చలి స్వెటర్స్ ఇవ్వాలని స్థానిక జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్యని శని వారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలో కెఓసి, సిహెచ్‌పి, సివిల్, జెకెఓసి తదితర డిపార్ట్మెంట్లు కార్మికులు రాత్రి బదిలీలలో విధులు నిర్వహిస్తున్నారని, చలి తీవ్రత ఎక్కువగా పెరగడం మూలాన కార్మికుల ఇబ్బందులు పడుతున్నారని, కావున కార్మికులకు చలి స్వెటర్స్ ఇవ్వాలని కోరారు. దీనిని జీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈకార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజా రామ్, క్లర్కల్ స్టాఫ్ ఇంచార్జి షేక్ ముస్తాఫా, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెటింగ్ శాఖ పెన్షనర్ల పట్ల వివక్ష




### -పెన్షన్ రాక ఇబ్బందులు పడుతున్న పెన్షనర్లు

ప్రజాపక్షం/ఖమ్మం : రాష్ట్ర మార్కెటింగ్ శాఖలో పని చేసి ఉద్యోగ విరమణ చేసిన వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష ప్రదర్శిస్తుంది. ఉద్యోగ విరమణ అనంతరం రావాల్సిన బెనిఫిట్స్ రాకపోగా నెల నెల అందించే పెన్షన్ విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం ప్రదర్శిస్తుంది. జులై మాసం నుంచి విడతల వారీగా ఆయా మార్కెట్ల పరిధిలో పని చేస్తున్న ఉద్యోగుల పెన్షన్‌ను నిలిపి వేస్తుంది. మొత్తం రాష్ట్రంలో 109 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉండగా 1600 మంది పెన్షనర్లు ఉన్నారు. 73 మార్కెట్ కమిటీల నవంబర్ పెన్షన్‌కు సంబంధించి నిధులు విడుదల కాలేదు. 33 కమిటీలకు సంబంధించిన అక్టోబర్ పెన్షన్ విడుదల కాకపోగా ఆరు మార్కెట్ కమిటీలకు సంబంధించి సెప్టెంబర్ నెల పెన్షన్‌ను ఇంత వరకు చెల్లించ లేదు. ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్‌పై ఆధారపడి జీవించే పెన్షనర్లకు పెన్షన్ రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. నవంబర్ మాసపు పెన్షన్‌కు సంబంధించి ఏడు కోట్ల రూపాయలు పైగా బకాయి ఉండగా అక్టోబర్ మాసంలో మార్కెట్ కమిటీలలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన వారికి ప్రభుత్వం మూడున్నర కోట్ల రూపాయలు బకాయి ఉన్నది. 2024 మార్చి మాసం నుండి ఉద్యోగ విరమణ చేసిన వారిలో చాలా మందికి బెనిఫిట్స్‌ను ప్రభుత్వం అందించ లేదు. పెన్షనర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మార్కెట్ కమిటీలలో పనిచేసే ఉద్యోగ విరమణ చేసిన వారికి క్రమం తప్పకుండా పెన్షన్‌ను అందించాలని కోరుతున్నారు. మొత్తంగా మార్కెట్ కమిటీలలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన వారికి సుమారు రూ.16 కోట్లు బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు.

**పెన్షనర్ల పట్ల వివక్ష తగదు :**

మార్కెట్ కమిటీలలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష ప్రదర్శించడం తగదని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరిశ పుల్లయ్య, రాయల రవికుమార్ లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తగు పరిశీలన చేసి సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ మాసంలో పెండింగ్‌లో ఉన్న పెన్షన్‌ను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల పట్ల సానుకూలధోరణిని ప్రదర్శించాలని పుల్లయ్య, రవికుమార్ లు కోరారు. ప్రభుత్వ తీరు మారకకుంటే ఆందోళన తప్పదని వారు హెచ్చరించారు.

# మలి విడత పోలింగ్‌కు కట్టుదిట్టం : సిపి




ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : నేడు జరగనున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీసు భద్రత ఏర్పాటు చేసినట్లు పోలీసు కమిషనర్ సునీల్‌దత్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే బలగాలు ఆయా గ్రామాలకు చేరుకున్నాయన్నారు. ప్రలోభాలకు తావులేకుండా ప్రజలు తమ ఓటు హక్కును స్వచ్ఛగా వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చే విధంగా అధికారయంత్రాంగా దృష్టిసారించిందన్నారు. అందుకు అనుగుణంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అడిషనల్ డిసిపిల పర్యవేక్షణలో బలగాలు మోహరించినట్లు పేర్కొన్నారు. స్పెషల్ స్ట్రైకింగ్‌ఫోర్స్, రూట్ మొబైల్ పార్టీల తో పాటు ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలు నిరంతరం నిఘా కొనసాగు తుందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం ప్రభావాన్ని నియంత్రించేలా చేపట్టిన తనిఖీల్లో సరైన పత్రాలులేని సుమారు 22 లక్షల రూపాయల నగదు, 12 లక్షల విలువ చేసే మద్యం సీసాలను సీజ్ చేసినట్లు సిపి తెలిపారు. అదేవిధంగా 1059 కేసుల్లో 7129 మందిని బైండోవర్ చేసినట్లు వివరించారు. గుర్తించిన 77 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో నామినేషన్ల ప్రక్రియ నుంచే పోలీస్ నిఘా పెంచామన్నారు. ఆయా గ్రామాల్లో ప్రతి కదలికలపై ఏసిపి స్థాయి అధికారి ఆధ్వర్యంలో నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలింగ్ జరిగే గ్రామాల్లో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలు ఉంటుందన్నారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలకు అనుమతిలేదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఖమ్మం రూరల్ మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సిపి సునీల్‌దత్ పరిశీలించి అక్కడ బందోబస్తులో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

# అందుబాటులో లేని వైద్యులు..!




### - ఇబ్బందులు పడుతున్న రోగులు

ప్రజాపక్షం/ బోనకల్ : ఖమ్మం జిల్లా బోనకల్ మండల కేంద్రంలో ఉన్న బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ వైద్యుల తీరుపై స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిర్ణీత సమయాల్లో వైద్యులు ఆసుపత్రికి హాజరుకాకపోవడం వల్ల చికిత్స కోసం వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో వివిధ గ్రామాలకు చెందిన పేద ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ పిహెచ్‌సికి వైద్యం కోసం వస్తుండగా వైద్యులు అందుబాటులో లేకపోవడంతో గంటల తరబడి వేచి చూసి నిరాశతో వెనుదిరగాల్సి వస్తోందని రోగులు వాపోతున్నారు. చిన్న అనారోగ్యాలకే ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి రావడంతో ఆర్థిక భారం పడుతోందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా గర్భిణీలకి, వృద్ధులకి, చిన్నారులకు సరైన వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై పలు మార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా సరైన స్పందన లేకపోవడం మరింత ఆగ్రహానికి దారితీస్తోందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు స్పందించి బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులకు హాజరు కాని వైద్యులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు నాణ్యమైన వైద్య అందేలా చూడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. శనివారం ఒక బాలుడు కాలుకి రేకు తగిలి కట్ కావడంతో వైద్యం కోసం బోనకల్ ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలకు రాగా ఆసుపత్రిలో డాక్టర్స్ ఎవరూ అందుబాటులో లేని కారణంగా ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి అంబులెన్స్ ద్వారా పంపించారు. బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతిని వివరణగా కోరగా, రెండవ శనివారం పబ్లిక్ హాలిడే కారణంగా డాక్టర్స్ రారు.. ఎవరు అందుబాటులో ఉండరు, స్టాఫ్ నర్స్ మాత్రమే అందుబాటులో ఉంటుందని వివరణ ఇవ్వడం జరిగింది. దీనిపై అధికారులు విచారణ చేపట్టి ప్రజలకు రోగులకు వైద్యులు అన్ని సమయాల్లో అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మనోహర్‌ని అభినందించిన మల్లు నందిని



ప్రజాపక్షం/చింతకాని : చింతకాని సర్పంచ్ గా ఎన్నికైన కిలారు మనోహర్ బాబు శనివారం డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని విక్రమార్కను కలిసి సన్మానించారు. మధిర క్యాంపు కార్యాలయంలో నూతన పాలక వర్గ సభ్యులను నందిని విక్రమార్క శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నందిని విక్రమార్క మాట్లాడుతూ చింతకాని పంచాయతీని రాష్ట్రంలో మోడల్ పంచాయతీగా తీర్చి దిద్దాలని, పార్టీ ఎదుగుదలకు మంచి వాతావరణం ఏర్పడిందని అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని , పంచాయతీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కోలా ఉమారాణి నాగేశ్వరరావు, కిలారు బాబురావు, షేక్ రహమతుల్లా, గంధసిరి లలిత, వేముల కొండలరావు, పొనుగోటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి



ప్రజాపక్షం/తల్లాడ : తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలో తల్లాడ మండల పరిధిలోని పాత మిట్టపల్లి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి పోటు స్వప్న విజయాన్ని కాంక్షిస్తూ శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌విజయకుమార్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకుంటుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పాత మిట్టపల్లి గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోటు స్వప్నను కత్తెర గుర్తు మీద ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే గ్రామాభివృద్ధి

### - తల్లాడలో రఘుపతిరెడ్డి విస్తృత ప్రచారం



ప్రజాపక్షం/తల్లాడ : తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీనియర్ నాయకులు దగ్గుల రఘుపతిరెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పగడాల లచ్చిరెడ్డి శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘుపతిరెడ్డి మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజలు సక్రమంగా ఉపయోగించుకుంటున్నారని, ఉచిత బస్సు, 200యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ, రూ.500 బోనస్, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని, అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతనకల్ మాజీ ఎంపిటిసి, వైరా మార్కెట్ చైర్మన్ లచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుల శ్రీనివాస్‌రెడ్డి, అప్పారావు, తొండపు వెంకటకృష్ణ, రేగళ్ల పుల్లారెడ్డి, అప్పిరెడ్డి, దగ్గుల భరత్‌రెడ్డి, వేమిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కత్తెర గుర్తుపై ఓటేసి ఆశీర్వదించండి

### సర్పంచ్ అభ్యర్థి తోటకూరి లక్ష్మ ణరావు



ప్రజాపక్షం/సత్తుపల్లి: ఈ నెల 17న జరగనున్న పంచాయతీ ఎన్నికలలో కత్తెర గుర్తుపై ఓటేసి తనను ఆశీర్వదించాలని ఓట్లను ఓట్లు అభ్యర్థిస్తున్నాడు సర్పంచ్ అభ్యర్థి తోటకూరి లక్ష్మణరావు. సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి లక్ష్మణరావు ప్రచారంలో వేగం పెంచుతూ, ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుసుకుని కత్తెర గుర్తుపై ఓటేసి తలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, గెలిస్తే తాను ఒక్కడినే గెలిచినట్లు కాదని సిద్దారం ప్రజలంతా గెలిచినట్లేనని లక్ష్మణరావు అంటున్నాడు.

## ప్రశాంతంగా ముగిసిన నవోదయ ఎంట్రన్స్




ప్రజాపక్షం/సత్తుపల్లి: జవహర్ నవోదయ విద్యాలయాల 6వ తరగతిలో ప్రవేశానికి 202627 విద్యా సంవత్సరం వరకు జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని బాలుర ప్రభుత్వ పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షకు మొత్తం రెండు సెంటర్లలో 474 విద్యార్థులకు కేటాయించగా, 418 మంది విద్యార్థులు హాజరయ్యారు. బాలురు ప్రభుత్వ పాఠశాలకు చీఫ్ సూపరింటెండెంట్ గా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ సొందు, బాలికల ఉన్నత పాఠశాలలో చీఫ్ సూపరింటెండెంట్ గా టి.ప్రసాద్ వ్యవహరించారు. రెండు పాఠశాలలకు మండల విద్యాశాఖ అధికారి యన్ రాజేశ్వరరావు పరిశీలకులుగా వ్యవహరించారు.

# హక్కుల కోసం పోరాడుదాం..నిజాయితీ పాలన అందిద్దాం

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు



**ప్రజాపక్షం/పెనుబల్లి:** ప్రభుత్వం నుండి అందవలసిన పథకాల కోసం ప్రశ్నించి, సాధించి నిజాయితీ పాలన అందించాలంటే లింగగూడెం పంచాయతీ సిపిఐ బలపరచిన అభ్యర్థి వట్టం నాగమణిని గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నరసింహారావు, సిపిఐ జిల్లా నాయకురాలు సీతామహాలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని లింగగుడెం పంచాయతీ లో ప్రచారం పాల్గొని మాట్లాడుతూ సిపిఐ బల పరిచిన అభ్యర్థి వట్టం నాగమణి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. లింగగుడెం పంచాయతీ పరిధిలోని ఇంటింటికి తిరిగి ప్రచారంలో సర్పంచ్ గా గెలిపించి గ్రామ పంచాయతీ సేవ చేసే భాగ్యం కల్పించాలని ప్రజలను కోరారు. సిసి రోడ్లు, డ్రైనేజి లు, మంచినీటి సదుపాయం వంటి అభివృద్ధి పనులు చేస్తామని సమస్యలు పరిష్కరిస్తామని, గ్రామం లోని పారిశుద్ధ్యం నిర్మూలించి గ్రామంలోని సమస్యలను పరిష్కరించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దు తానని ప్రజలకు వివరిస్తూ గెలుపే లక్ష్యంగా ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఈ ఎన్నికల్లో నిజాయితీకి, నిబద్ధతకు, అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వట్టం నాగమణి కోరారు. ప్రచారం లో సిపిఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్, కారం రాములు, మధు పాల్గొన్నారు

# కాంగ్రెస్ చేసిన అభివృద్ధే అభ్యర్థులను గెలిపించాయి..

## - అభ్యర్థులకు అభినందనలు తెలిపిన మల్లు నందిని



**ప్రజాపక్షం/ మధిర :** తెలంగాణలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులను గెలిపించాయని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి, అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మధిర మండలంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు మల్లు నందినిని మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆశీర్వచనాలు పొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి విడతగా జరిగిన స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ మల్లు భట్టివిక్రమార్క నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామశాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా...

**ప్రజాపక్షం/తల్లాడ :** ఒక్క అవకాశం ఇవ్వండి తల్లాడను అభివృద్ధి చేసి చూపిస్తానని బిఆర్ఎస్ టిడిపి బలపర్చిన అభ్యర్థి పెరిక నాగేశ్వరరావు గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు. తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో టిడిపి పార్టీ బలపర్చిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెరిక నాగేశ్వరరావు( చిన్నబ్బాయి) బ్యాటు గుర్తును గెలిపించాలని కోరుతూ నారాయణపురంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పెరిక నాగేశ్వరరావు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మండలంలో చేసిన అభివృద్ధి పనులే నన్ను గెలిపిస్తాయని, మండలంలో ఏ గ్రామానికి వెళ్లిన గత ప్రభుత్వ పనులే కనిపిస్తుందని, అవే నన్ను గెలిపిస్తాయని ముక్తకంఠంగా ఓటర్లకు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీరరమోహన్‌రెడ్డి, గుంటుపల్లి వెంకటయ్యలు మాట్లాడుతూ మా పార్టీకి జనాదరణ బాగుందని, రేవంత్‌రెడ్డి ప్రకటించిన 42శాతం బిసి రిజర్వేషన్ ఇస్తానని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీ



రయ్య బిసిలకు సీటును ఖచ్చితంగా ఇవ్వాలని ఆదేశంతో పెరిక నాగేశ్వరరావుకు ఈ అవకాశం వచ్చిందని తెలిపారు. బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గ్రామ ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి చలపతిరెడ్డి, పొట్టేటి పెద్దపుల్లారెడ్డి, రెడ్డెం గోవర్ధన్‌రెడ్డి, పోట్టేటి శ్రీనివాస్‌రెడ్డి, వేమిరెడ్డి నాగిరెడ్డి, పరుచూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీతమ్మకు కూనంనేని నివాళి



**ప్రజాపక్షం/ సుజాతనగర్ :** కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరహన్మంతరావు మాతృమూర్తి మండే సీతమ్మ చిత్ర పటానికి కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నివాళులర్పించారు. ఇటీవల సీతమ్మ మృతిచెందిన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాప సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కోమారి హన్మంతరావు, తాళ్ల వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# లెదర్‌పార్క్ నిర్మాణాన్ని ప్రభుత్వం తక్షణమే చేపట్టాలి



**ప్రజాపక్షం/మధిర :** దళిత నిరుద్యోగ యువత కోసం లెదర్ పార్క్ నిర్మాణాన్ని ప్రభుత్వం తక్షణమే చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం మడుపల్లిలో లెదర్‌పార్క్‌కు కేటాయించిన స్థలాన్ని ఎమ్మార్పీఎస్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా సునీల్ మాదిగ మాట్లాడుతూ నిరుద్యోగ దళిత వర్గాలకు ఉపాధి కల్పించేందుకు ఉమ్మడి రాష్ట్ర హాయాంలో మధిర మున్సిపాల్టీ పరిధిలో మడుపల్లిలో ప్రతిపాదించిన లెదర్‌పార్క్ నిర్మాణం నేతల హామీలకే పరిమితమైందన్నారు. 2002లో లెదర్‌పార్క్‌కు మడుపల్లిలో సర్వే నెంబర్ 701లో 26 ఎకరాల స్థలాన్ని అప్పటి ప్రభుత్వం కేటాయించిందని, సర్వే అనంతరం 2003లో ప్రభుత్వం లీడ్ క్యాప్ వారికి ఆ స్థలాన్ని అప్పగిస్తూ అప్పటి కలెక్టర్ అరవింద్‌కుమార్ జీవో జారీ చేశారని తెలిపారు. ఈ పార్క్ నిర్మాణం జరిగితే జిల్లా వ్యాప్తంగా చర్మ కార్మికులకు ఎంతో ప్రయోజం కలిగే ఉండేదన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన ఈ పార్క్ నిర్మాణంపై శ్రద్ధ చూపటం లేదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క దళితులకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఈ లెదర్‌పార్క్ నిర్మాణంపై ఆలోచన చేయాలన్నారు. ఇప్పటికైనా డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క లెదర్‌పార్క్ నిర్మాణంపై దృష్టిసారించి తక్షణ ఏర్పాటుకు చర్యలు తీసుకుని చర్మ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ మధిర మండల ఇన్‌చార్జి పార్శపు ఏనోకమాదిగ, ఎర్రుపాలెం మండల ఇన్‌చార్జి గట్టిగుండె కిషోర్ మాదిగ, యువసే నాయకులు కూరపాటి సురేష్ మాదిగ, భాస్కర్‌రావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బాలోత్సవంలో రెజొనెన్స్ విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లా స్థాయి బాలోత్సవం పోటీల్లో ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. డిసెంబర్ 10, 11, 12 తేదీల్లో ఖమ్మంలోని మంచికంటి భవన్‌లో నిర్వహించిన బాలోత్సవ పోటీల్లో వివిధ అంశాలలో రెజొనెన్స్ పాఠశాల విద్యార్థులు బహుమతులు పొందారు. స్పెల్ బి పోటీల్లో తొమ్మిదవ తరగతి విద్యార్థి ఎన్. భువన చంద్ర, ఎనిమిదవ తరగతి విద్యార్థి డి. మణిదీప్ ద్వితీయ బహుమతి సాధించారు. డ్రాయింగ్ పోటీలో ఐదవ తరగతి విద్యార్థిని ఐ. సౌమ్యశ్రీ ద్వితీయ బహుమతి సాధించారు. ఫోక్ డ్యాన్స్ విభాగంలో తృతీయ బహుమతిని, కె. కార్తీక్, బి. నూతన, ఎన్. నాన్సి , జి. లక్ష్మి లౌక్య, కె. ఆరాధ్య, ఎన్. జోషిత, పి. జస్విత, జే. శ్రీఅన్విత, ఎం. శాన్వీ లు గెలుపొందారు. శనివారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి లు ప్రతిభ చూపి బహుమతులు సాధించిన విద్యార్థులను అభి నందించారు. రెజొనెన్స్‌లో విద్యతో పాటు అన్ని రంగాల్లో శిక్షణను అందిస్తుందని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. శాస్త్రీ య, సాంప్రదాయ నృత్యాలకు ప్రత్యేకంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు పివిఆర్ మురళీ మోహన్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాలోత్సవంలో త్రివేణి విద్యార్థులకు బహుమతులు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లా స్థాయి బాలోత్సవం పోటీల్లో త్రివేణి పాఠశాల విద్యార్థులు బహుమతులు సాధించినట్లు విద్యా సంస్థల డైరెక్టర్ డా॥ వీరేంద్రచౌదరి తెలిపారు. ఖమ్మం మంచికంటి భవన్‌లో ఈనెల 10, 11, 12 తేదీల్లో నిర్వహించిన బాలోత్సవంలో వివిధ పోటీలలో త్రివేణి విద్యార్థులు పాల్గొని బహుమతులు సాధించారన్నారు. ఉపన్యాసం సీనియర్స్ విభాగంలో బి. హరిచందన రెండవ స్థానం, శాస్త్రీయ నృత్యం సీనియర్స్ విభాగంలో పి. సాయి గీతిక రెండవ స్థానం, చిత్రలేఖనం సీనియర్స్ విభాగంలో టి. లోకేష్ సాయి ప్రత్యేక బహుమతిని సాధించారన్నారు. గ్రూప్ సాంగ్ సీనియర్స్ విభాగంలో నిత్యహాసిని, జెస్సి, ఎం. నిహారిక, ఎన్‌సిహెచ్ తేజస్విని లు గెలుపొందారన్నారు. ప్రతిభ చూపి బహుమతులను సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు వీరేంద్రచౌదరి, వై. వెంకటేశ్వరరావు, సిఆర్‌వో మురళికృష్ణ, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, ఇంచార్జిలు స్వప్న, ముస్తఫా, నయూం, చార్లెస్, సందీప్, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా టిజివోస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సభలో ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏసు క్రీస్తు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు. తొలుత పాస్టర్ రాజారత్నం ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, టిజివో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, కోశాధికారి వి. వెంకన్న, విజయ్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు కోడి లింగయ్య, ఓదేలు, టి. అంజమ్మ, వెంకటరమణ, కనకారావు, రాంబాబు, జానిమియా, మేరీ, జి. నాగేశ్వరరావు, గఫూర్, మాధవి, అరుణ, విజయ్, స్వరూప, ఉపేందర్, సురేష్, సైదాఅలీ, చావా నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టిఫిన్ బాక్స్ పంపిణీ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ద్విచక్ర వాహన ఆటో స్పేర్స్ యజమాని సయ్యద్ అన్వర్ టిఫిన్ బాక్స్‌లను అందజేశారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అర్బన్ ఎంఈవో శైలజలక్ష్మి చేతుల మీదుగా విద్యార్థులకు టిఫిన్ బాక్స్‌లు, స్నాక్స్, పరీక్ష ప్యాడ్లు, పెన్ను, పెన్సిల్, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు వంగాల కొండలరావు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా ద్విచక్ర వాహన ఆటో స్పేర్స్, రిపేరింగ్ షాపు నిర్వహిస్తున్న సయ్యద్ అన్వర్ వ్యాపార ధృక్పథంతో కాకుండా సేవా గుణంతో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. బుల్లెట్ వాహనదారులకు కూడా మెరుగైన సేవలను అందించారని తెలిపారు. ఎంఈవో శైలజలక్ష్మి మాట్లాడుతూ వ్యాపార ధృక్పథంతో కాకుండా సేవా ధృక్పథంతో విద్యార్థులకు సాయం చేయడం ఎంతో హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు నాగప్రసన్న, ఎస్‌కె ఖాజా, మహ్మద్ సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# పంది కృష్ణయ్యకు సిపిఐ నేతల నివాళి



**ప్రజాపక్షం/ చింతకాని :** సిపిఐ కార్యకర్త పంది కృష్ణయ్య మృతిపట్ల సిపిఐ నాయకులు తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నాగిలిగొండ గ్రామానికి చెందిన పంది కృష్ణయ్య శనివారం మృతిచెందారు. మృతివార్త తెలిసిన వెంటనే సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, ఏపూరి రవీంద్రబాబు, వెంకటనర్సయ్య తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మలి విడత ఎన్నికలకు సర్వం సిద్ధం

- నేడే పోలింగ్, ఫలితాలు
- ఎన్నికల సామాగ్రి సరఫరా
- సమస్యాత్మక ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రత



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా నేడు పోలింగ్ జరగనుంది. ఇందు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అశ్వారావుపేట, కొత్తగూడెం నియోజకవర్గాల పరిధిలోని అన్నపురెడ్డిపల్లి, అశ్వారావుపేట, చంద్రుగొండ, చుంచుపల్లి, దమ్మపేట, ములకలపల్లి, పాల్వంచ మండలాల్లో నేటి ఉ 7 గం. నుండి 1 గం. వరకు ఓటింగ్ జరగనుండగా, అదే రోజు మధ్యాహ్నం 2 గం.ల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి ఫలితాలు వెల్లడిస్తారు. అధికారులు ఎన్నికల సామాగ్రిని సిబ్బందికి పంపిణీ చేశారు. జిల్లాలోని 156 గ్రామ పంచాయితీలలో 1392 వార్డులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా ,16 జిపిలకు సర్పంచ్ పదవులు ఏకగ్రీవం అయినట్లు తెలిపారు. పాండురంగాపురం గ్రామ పంచాయితీలో నామినేషన్లు దాఖలు కాకపోవడంతో పాటు చాప్రాల్లపల్లి గ్రామపంచాయితీకి చెందిన కోర్టు కేసు పెండింగ్‌లో ఉందన్నారు. మిగిలిన 138 గ్రామ పంచాయితీల్లో సర్పంచ్ పదవులకు ఎన్నికలు జరుగుతాయని, అదే విధంగా మొత్తం వార్డుల్లో 248 ఏక గ్రీవం, పలు కారణాలతో ఆగిపోయిన వార్డులు పోను 1123 వార్డులకు నేడు ఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఇందుకోసం 1392 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 2 లక్షల, 11 వేల 892 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో తాగునీరు, విద్యుత్, ఫర్నీచర్ తదితర మౌళిక వసతులు అందుబాటులో ఉంచారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెంట్ బాక్సులు, సీల్స్, ఓటర్ల జాబితాలు, ఫారాలు తదితర అన్ని ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించారు. పోలింగ్ సిబ్బంది, సెక్టార్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, రిటర్నింగ్ అధికాలకు ముందుగానే శిక్షణ అందించారు. ఎన్నికల నియమనిబంధలకు కచ్చితంగా అమలయ్యేలా అధికారులు ఇప్పటిగే దిశా నిర్ధేశం చేశారు. రెండో విడత ఎన్నికల్లో భాగంగా భద్రతా సిబ్బంది కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. సున్నితమైన, సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అక్రమ నగదు, మధ్యం రవాణాపై కఠిన చర్యలు తీసుకునేందుకు శనివారం రాత్రి పెద్ద ఎత్తున పెట్రోలింగ్ నిర్వహించారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ చేపట్టారు. ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించే విధంగా ప్రత్యేక బృంధాలను ఏర్పాటు చేశారు. రాజకీయ పార్టీలు ఎన్నికల సిబ్బంది ఎన్నికల నియమావళిని పాటించాలని కలెక్టర్ సూచించారు. శాంతియుత వాతావరణంలో రెండో విడత ఎన్నికలు జరిగేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.




# రాయగూడెం గ్రామంలో సిపిఐ విస్తృత ప్రచారం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు, ఆళ్లపల్లి మండల మాజీ వైస్ ఎంపిపి రేసు ఎల్లయ్య ఆధ్వర్యంలో ఆళ్లపల్లి పంచాయితీ సిపిఐ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మెస్సు మమత గెలుపు లక్ష్యంగా రాయగూడెం గ్రామంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా రేసు ఎల్లయ్య మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు ఎర్రజెండా పార్టీల ఆదరించిన వారు రాయగూడెం గ్రామస్తులని, ఈ ఎలక్షన్‌లో కూడా వారి అమూల్యమైన ఓటు మెస్సు మమత బ్యాట్ గుర్తుపై వేసి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. సర్పంచ్ అభ్యర్థి మెస్సు మమత రాయగూడెం గ్రామస్తులతో మమేకమై, ఆప్యాయంగా పలకరిస్తూ, తమ బ్యాట్ గుర్తును చూపించి, ఈ ఎలక్షన్‌లో తనను గెలిపిస్తే మళ్లీ మళ్లీ రాయిగూడెం వస్తానని, సంక్షేమ పథకాలు రాయగూడెం గ్రామస్తులు అందరికీ అందేలా చేస్తానని వారు ఈసందర్భంగా రాయగూడెం గ్రామస్తులకు మాట ఇచ్చారు. ఈకార్యక్రమంలో ముక్తార్, ముక్తార్ పాషా, కుంట సహదేవ్, మద్దెల వెంకటేశ్వర్లు, రామకృష్ణ, దీకొండ మల్లేష్, పరమ ఇమానేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న సిపిఐ సర్పంచ్ అభ్యర్థి వజ్జ ఉమా



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** పెద్ద వెంకటాపురం గ్రామ పంచాయితీ స్థానిక సంస్థల ప్రచారంలో సిపిఐ సర్పంచ్ అభ్యర్థి వజ్జ ఉమా దూసుకుపోతుంది. పెద్ద వెంకటాపురం గ్రామ పంచాయితీ సిపిఐ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వజ్జ ఉమా గెలుపు లక్ష్యంగా పెద్ద వెంకటాపురం, బూసరాయి గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు, ఆళ్లపల్లి మండల మాజీ వైస్ ఎంపిపి రేసు ఎల్లయ్య పెద్ద వెంకటాపురం గ్రామ ప్రజలకు చేసిన కృషి ఎజెండాగా, పెద్ద వెంకటాపురం బాసవారి గుంపుకు రేసు ఎల్లయ్య అంటే అపారమైన నమ్మకం, ఆ నమ్మకమే పెద్ద వెంకటాపురం గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ గెలుపుకు దోహదపడే విషయంగా పలువురు తెలుపుతున్నారు. వజ్జ చిరంజీవి కూడా సేవా దృక్పథం కలవాడని, ప్రచార కార్యక్రమంలో సిపిఐ పార్టీ కార్యకర్తలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రాచలం అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాం

- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు



**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలాభివృద్ధికి ఎలాంటి రాజీ లేకుండా, రాగద్వేషాలు లేకుండా కట్టుబడి పనిచేస్తామని ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీ నారాయణ తెలిపారు. శనివారం స్థానిక కేకే ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భద్రాచలం మేజర్ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఘనంగా గెలిపించిన ప్రజలకు, ఎన్నికలవిజయానికి కష్టపడ్డ పార్టీ నాయకులు, కార్యకర్తలను అభినందించారు. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా భద్రాచలం అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. రాజకీయాలకు ఎన్నికల వరకే అని, ఆ తర్వాత అభివృద్ధే ధ్యేయమని చెప్పారు. గ్రామంలోని మారుమూల ప్రాంతాలను మొదలుకుని ప్రధాన సెంటర్ల వరకు ఉన్న ప్రతీసమస్యను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధ ం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటను తూచా తప్పకుండా నెరవేరుస్తామని, ప్రజలకు కూడా సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో సర్పంచ్ పూనెం కృష్ణ, ఉపసర్పంచ్ రత్నం కవిత, చెంచు సుబ్బారావు, బంబోతుల రాజేష్, బొంత రమణ, నర్రా వాణి, పెద్దినేని లక్ష్మి , కారం సుజాత, నిట్ట రాజు, భూక్య సుశీల, కారం దుర్గారావు, తాటి ఉదయ్‌కుమార్, సున్నం ఈశ్వరి, సున్న భూ లక్ష్మి , జగ్గా కుమారి, మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఎదుట గొల్లగూడెం బిఆర్ఎస్ నాయకుల, గ్రామ ప్రజలు నిరసన



**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలంలోని గొల్లగూడెంలో ఘర్షణ వాతావరణం నెలకొన్నది. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య ఘర్షణలతో గ్రామంతా అట్టుడికిపోయింది. ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలవడంతో ఆ పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా దూషించడం గ్రామ ప్రజలను అసభ్య పదజాలంతో దూషించడం లాంటివి చేయడం వల్ల ఇరువర్గాలు ఘర్షణ దిగడంతో పోలీసులు వారిని వారించే ప్రయత్నం చేయగా వారు నిరసన తెలుపుతూ గొల్లగూడెం గ్రామం ప్రజలు, బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పోలీస్ స్టేషన్ బయట నిరసన వ్యక్తం చేయగా పోలీసులు వారిని వారించి దూషించిన వారిపై కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. విషయం తెలుసుకున్న డిఎస్‌పి రవీందర్‌రెడ్డి ప్రజలెవరు గుంపుగా ఉండవద్దని ఏమైనా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వారిని పంపివేయడం జరిగింది.

# రెండో విడత ఎన్నికలను విజయవంతం చేయాలి : ఎసిపి



**ప్రజాపక్షం/కారేపల్లి:** రెండో విడత గ్రామ పంచాయితీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు తెలిపారు. కారేపల్లి, కామేపల్లి మండలం రెండో విడత గ్రామ పంచాయితీ ఎన్నికల పురస్కరించుకొని ఎన్నికల బందోబస్త్‌కు కేటాయించిన పోలీస్ సిబ్బంది యొక్క విధివిధాలపై అవగాహన కార్యక్రమం కామేపల్లిలో నిర్వహించారు. ఈసందర్భంగా ఏసిపి మాట్లాడుతూ పోలింగ్ ఓట్ల లెక్కింపు సమయంలో పోలీస్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు బందోబస్తు చర్యలు చేయాలన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించటంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పని చేయాలని అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలీస్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్త పడాలన్నారు. పోలింగ్ కేంద్రాలలోకి ఓటర్లు వచ్చి వెళ్ళే మార్గాలలో వాహనాలు పార్కింగ్ చేయకుండా చూసుకోవాలన్నా రు. ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమాచా రం ఇవ్వడంతో పాటు అదనపు పోలీస్ బలగాలను రప్పించుకోవాలన్నారు.

# పూనెం కవిత గెలుపుకై సిపిఐ శ్రేణుల విస్తృత ప్రచారం



**ప్రజాపక్షం/ఇల్లందు:** ఇల్లందు మండలం విజయలక్ష్మి నగర్ గ్రామ పంచాయితీ అభివృద్ధి స్థానిక ప్రజల చేతుల్లో ఉందని ఉంగరం గుర్తుకు ఓటు వేసి సమర్థత కలిగిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పూనెం కవితను గెలిపించాలని సిపిఐ మద్దతిస్తున్న కాంగ్రెస్ బలపరుస్తున్న అభ్యర్థులు గెలిస్తే గ్రామ పంచాయితీ అభివృద్ధి జరుగుతుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సారయ్య పేర్కొన్నారు. శనివారం గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా విజయలక్ష్మి నగర్ గ్రామ పంచాయితీలో సర్పంచ్ అభ్యర్థి కవిత నాయకులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎల్‌ఏ కోరం కనకయ్య సహకారంతో విజయలక్ష్మి నగర్ అభివృద్ధికి బాటలు వేస్తానన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, సిపిఐ మండల, పట్టణ కార్యదర్శులు బొబ్బిశెట్టి సత్యనారాయణ, బాస శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఎట్టి హరికృష్ణ, వడ్ల శ్రీను, సింగార హరీష్, లక్ష్మి నాథ్, శ్రీకాంత్, తుడుం దెబ్బ నాయకులు రమణాల లక్ష్మ య్య, వట్టం కన్నయ్య, పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండలంలో గ్రామ పంచాయితీ ఎన్నికలకు సర్వం సిద్ధం అయింది. 18 గ్రామ పంచాయితీలకు ఎన్నికలను జరగనున్నాయి. ఆయా గ్రామాలలో గ్రామ పంచాయితీ పరిధిలో పోలింగ్ బూత్‌ల్లో అన్ని ఏర్పాట్లను వార్డుల వారీగా సర్వం సిద్ధం చేశారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా, ఉదయం ఏడుగంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా తదుపరి ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించి, అభ్యర్థుల ఎంపికను ప్రకటన చేయనున్నారు. ఈసందర్భంగా ఎటువంటి అల్లర్లు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లను చేయడం జరిగిందని ఏటీడీఏ పీవో రాహుల్ తెలిపారు.



ఈసందర్భంగా ఆయన మండలంలోని ఎన్నికల విధులను నిర్వహించే అధికారులకు పలు సూచనలను సలహాలను అందించారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా సమయానుకూలంగా వచ్చి తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవలసిందిగా మండల ఆర్‌ఓ తెలియజేశారు.

# మలి విడత ఎన్నికలకు సర్వం సిద్ధం

**- తిరుమలాయపాలెం ఎన్నికల నిర్వహణకు 849మంది అధికారులు, 36మంది రిటర్నింగ్ అధికారులు**






**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** తిరుమలాయపాలెం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు 849మంది సిబ్బంది, 225మంది పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ ఎస్కే సిలార్‌సాహెబ్ తెలిపారు. మొత్తం మండలంలో 40 గ్రామపంచాయిలు ఉండగా ఐదు గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఎన్నుకోగా హస్నాబాద్ గ్రామపంచాయతీలో వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 36 గ్రామపంచాయతీల్లో ఎన్నికలు జరుగుతున్నాయని, ఎన్నికల నిర్వహణకు 36మంది రిటర్నింగ్ అధికారులు 356 పోలింగ్ కేంద్రాల్లో సర్పంచ్‌లు 105మంది, వార్డు మెంబర్లు 745 మంది బరిలో ఉండగా మండలంలో 40 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం ఓటర్లు 59,771 ఉండగా దీనిలో పురుషులు 24,557 ఓటర్లు, మహిళల ఓటర్లు 26,213మంది ఉన్నారు. మండల వ్యాప్తంగా పురుషుల కంటే 1656మంది మహిళా ఓటర్లు ఎక్కువ ఉన్నట్లు ఆయన తెలిపారు. మండలంలో వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా 93మంది దరఖాస్తు చేసుకోగా 84మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 7గంటలకు నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఓటింగ్ జరుగుతుందని, భోజన విరామం తర్వాత 2గంటల నుండి లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పోలీస్ బందోబస్తులో అడిషనల్ డిసిపి ఒకరు, ఎసిపి ఒకరు, సిఐలు ముగ్గురు, ఎస్సైలు 9మందితో కలిపి 225 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు మధ్య ఎన్నికలు జరుగనున్నాయి. ఎక్కడ చిన్న పొరపాటు జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన వివరించారు. ప్రజలంతా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# మలిదశ పోరు షురూ..!

**- నేడు రెండో విడత పోలింగ్**
**- పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది**



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** మలిదశ గ్రామపంచాయతీ పోరు మరి కొద్ది గంటల్లో ప్రారంభం కానుంది. ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండలంలో మొత్తం 27 గ్రామపంచాయతీలకు గాను మద్దికొండ, రామన్నగూడెం గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. మిగితా 25 గ్రామపంచాయతీలకు ఆదివారం పోలింగ్ జరగనుంది. 234 వార్డులకుగాను 14 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగితా 220 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. మొత్తం ఓటర్లు 30,699 కాగా ఏకగ్రీవమై న పంచాయతీలు పోను మిగితా పంచాయతీల్లో 29,840 మంది ఓట ర్లు పోలింగ్‌లో పాల్గొనున్నారు. వీరిలో 14,538 మంది పురుషులు, 15,327 మంది మహిళలు ఉన్నారు. మొత్తం 660 మంది సిబ్బంది ఎ న్నికల విధులకు హాజరవుతున్నారు. మండలాన్ని 4జోన్లు, 8 రూట్లుగా ఏర్పాటు చేసిన అధికారులు పోలింగ్‌ను పర్యవేక్షించనున్నా రు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ప్రత్యే క బందోబస్తు ఏర్పాటు చేశారు. వీరితో పా టు 190 మంది పోలీస్ అధికారులు, సిబ్బం ది ఎన్నికల బందోబస్తులో పాల్గొంటున్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం అధికారులు ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేశారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ విద్యాచందన ఎన్నికల సామాగ్రి పంపిణీని సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అక్కడ నుండి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది ప్రత్యేక వాహనాల్లో బయలుదేరి వెళ్లారు.

# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి : ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/కల్లూరు:** స్థానిక సమరంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలో పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ర్యాలీ నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ అనంతరం స్థానిక శాసన సభ్యురాలు మట్టా రాగమయి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా గెలిస్తే అభివృద్ధికి మరింత అవకాశం ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ ప్రజలకు మరింత చేరువైందని ఉచిత బస్సు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్, పేదలకు 5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా సన్నధాన్యంకు బోనస్ 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల రేషన్ కార్డులు ప్రభుత్వ ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన రెండు సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కనుక గ్రామాలకు సంక్షేమ పథకాలు అందించాలంటే స్థానిక కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. మండల పరిధిలోని పాయపూర్, ముచ్చవరం, ఓబుల్ రావు బంజర, యజ్ఞ నారాయణపురం, లింగాల, ఎర్రబోయిన పల్లి, చెన్నూరు,పెద్ద కోరుకొండి, తాళ్లూరు వెంకటాపురం, పోచవరం, చిన్న కోరుకొండి, వెన్నవల్లి తదితరగ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి, సీనియర్ నాయకులు పసుమర్తి చందరరావు లతోపాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అర్జున్ రావు, శిరసాని జమలయ్య, బీరవల్లి దిద్దాలు, నాయకులు కొండపల్లి శ్రీమన్నారాయణ, తోటకూర శేషగిరిరావు, ఏనుగు సత్యంబాబు, వై కంటి శ్రీనివాసరావు, కె.వి.ఆర్, పసుమర్తి మోహనరావు, ఊటుకూరు సందీప్ తదితర కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే పర్యటనతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.

# అల్లీనగరంలో టిడిపి గెలుపు.. పార్టీ విజయ ప్రస్తానానికి నాంది



**ప్రజాపక్షం/ మధిర :** తెలుగుదేశం పార్టీ ప్రజల గుండెల్లో నిలిచి ఉందనటానికి మొదట విడత జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అల్లీనగరం, పెద్దగోపతి గ్రామపంచాయతీలు కైవసం చేసుకోటమే నిదర్శనమని టిడిపి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పేర్కొన్నారు. శనివారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో జరిగిన అభినందన సభలో అల్లీనగరం సర్పంచ్‌గా ఎన్నికైన ఆవుల కృష్ణకుమారి దంపతులను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక నాయకులు వాసిరెడ్డి ఉపేంద్ర, సూర్యదేవర హన్మంతరావు, కార్యకర్తల కృషి వల్లనే అల్లీనగరంలో ఈ గెలుపు సాధ్యమైందని అన్నారు. రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో కలిసి వచ్చే పార్టీల సహకారంతో టిడిపి అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. ఇదే స్ఫూర్తిని తీసుకుని నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పోరాడి పార్టీ గెలుపు దిశగా నడిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్‌బాబు, ఐటిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి వేమూరి సునీల్, మధిర రూరల్ టిడిపి అధ్యక్షులు మార్నిడి పుల్లారావు, పట్టణ కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు మేడా వెంకటేశ్వరరావు, చెరుకూరి కృష్ణారావు, వాసిరెడ్డి ఉపేంద్ర, సూర్యదేవర హన్మంతరావు, తేళ్ల శివకోటేశ్వరరావు, గుర్రం సుబ్బారావు, చిర్రా నాగమణి, ఆవుల నర్సింహారావు, పావని తదితరులు పాల్గొన్నారు.

## వంగవీడు ఎన్నికల అధికారిపై పోలీసులకు ఫిర్యాదు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** మధిర మండలం వంగవీడు గ్రామ పంచాయతీ ఎన్నికల అధికారిపై సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోయిన దొండపాటి నాగమణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 11న వంగవీడు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తొలుత మూడు ఓట్ల మెజార్టీతో నాగమణి గెలిచినట్లుగా ప్రకటించారు. ప్రత్యర్థి రీకౌంటింగ్ కోరడంతో లెక్కింపులో నాగమణికి మెజార్టీ వచ్చినా ఏకపక్షంగా కాంగ్రెస్ అభ్యర్థికి నాలుగు ఓట్లు మెజార్టీ వచ్చినట్లు ఎన్నికల అధికారి వేల్పుల జయరాజు ప్రకటించారని దొండపాటి నాగమణి ఆరోపించారు. శనివారం ఉదయం తమ గ్రామానికి వచ్చి ఓటమిని అంగీకరిస్తున్నట్లుగా ఒప్పుకోవాలని లేదంటే నలుగురితో కలిసి మండల పరిషత్‌కు వస్తే తిరిగి ఓట్లు లెక్కపెడతామని తెలిపారని నాగమణి తెలిపారు. కాని మధ్యలో బెదిరింపులకు పాల్పడ్డాడని, ఇష్టానుసారంగా మాట్లాడారని ఆరోపిస్తూ మధిర రూరల్ పోలీస్ స్టేషన్‌లో దొండపాటి నాగమణి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం



**ప్రజాపక్షం/పెనుబల్లి:** ఈ నెల 17 వ తేదీన మూడవ విడతలో జరిగే పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లలో నిమఘ్నమయ్యారు. పెనుబల్లి మండలంలో 30 పంచాయతీలో ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో భాగంగా 30 పంచాయితీలలో ఎన్నికలకు అవసరమైయే 341 పైగా బ్యాలట్ బాక్స్ లను మండల అభివృద్ధి కార్యాలయంలో దిగుమతి చేశారు.

## విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు




**ప్రజాపక్షం/ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండలంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీలకు ఎటువంటి అనుమతి లేదని ఎర్రుపాలెం ఎస్సై రమేష్‌కుమార్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రశాంతంగా జరగడానికి పోలీసులకు సహకరించిన మండల ప్రజలకు, రాజకీయ పక్షాలకు పోలీస్‌శాఖ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించేందుకు ఎలాంటి అనుమతి లేదని, ఎవరైనా విజయోజత్సవ ర్యాలీలు నిర్వహించినా, డిజే సౌండ్ సిస్టంలు పెట్టినా వారిపై బైండోవర్ కేసు నమోదు చేయటం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా అభ్యర్థులు ర్యాలీలు గాని, ఊరేగింపులు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. మండల ప్రజాప్రతినిధులు, ప్రజలు పోలీస్‌శాఖకు సహకరించాలని కోరారు.

## జమలాపురం ఆలయానికి పొటెత్తిన కాంగ్రెస్ శ్రేణులు



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని దర్శించుకునేందుకు ఈ నెల 11న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, పార్టీ శ్రేణులు శనివారం పొటెత్తారు. భీమవరం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన వంగర నాగేశ్వరరావు విజయం సాధించడంతో కాంగ్రెస్ నాయకులు యరమల పూర్ణచంద్రారెడ్డి, అనుమోలు కృష్ణారావు, శీలం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు జమలాపురం ఆలయం వరకు పాదయాత్రగా నడిచి వచ్చి వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఎర్రుపాలెం సర్పంచ్‌గా నంద్రు ఆశ్విని విజయం సాధించడంతో నాయకులు కంచర్ల వెంకటనర్సయ్య, షేక్.ఇస్మాయిల్, పంబి సాంబశివరావు, ఉపసర్పంచ్ షాభాషా ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాదయాత్రగా ఆలయానికి నడిచి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. పెగళ్లపాడు సర్పంచ్ కాకర్లమూడి అనీల్, ఉపసర్పంచ్ నర్సింహారెడ్డి, గ్రామ నాయకులు, కార్యకర్తలో కలిసి పాదయాత్రగా స్వామి వారిని ఆలయానికి నడిచి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

## సర్పంచ్‌ను కలిసిన మైనార్టీ సెల్



**ప్రజాపక్షం/భద్రాచలం :** నూతనంగా ఎంపికైన భద్రాచలం మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ పూనెం కృష్ణను స్థానిక మైనార్టీ సెల్ విభాగం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు ఎస్‌కే ఆలీం ఆధ్వర్యంలో సర్పంచ్‌కు పూల మాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పూనెం మాట్లాడుతూ గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రతీ కాలనీలో పేరుకుపోయి ఉన్న ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉస్మాన్, ఖాసీం పాషా, ఎస్‌కే సైరుద్దీన్, ఖలీల్ ఆసీఫ్, కేతినేని లలిత, చింతిర్యాల రవికుమార్, వార్డు మెంబర్ నిట్టా రాజు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మాలపాటి చిత్ర పటానికి నివాళి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** నమస్తే తెలంగాణ సత్తుపల్లి డివిజన్ రిపోర్టర్, సీనియర్ జర్నలిస్ట్ దమ్మాలపాటి సత్యనారాయణ అనారోగ్యంతో గత కొన్ని రోజుల క్రితం మృతి చెందగా, విషయం తెలుసుకున్న టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు శనివారం మండల పరిధిలోని రేజర్ల గ్రామంలోని వారి నివాసానికి వెళ్ళిదమ్మాలపాటి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మువ్వా వెంట గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులున్నారు.